వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 131 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-



## కొడంగల్ నుంచే రేవంత్ పతనం

- కాంగ్రెస్ నేతలు పలువురు బీఆర్ఎస్‌లో చేరిక
- తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్,
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ -మిగతా 3లో

## సన్నవడ్లకు రూ.500

# బోనస్ వర్తింపు



ఉద్యోగులకు రెండు డిఎల చెల్లింపు

- ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు
- మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
- ములుగులో గిరిజన యూనివర్సిటీకి211 ఎకరాల భూమి
- గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం
- పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

హైదరాబాద్,
రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం -మిగతా 3లో





## మూసీ బ్యూటిఫికేషన్ కల

- డబ్బుల కోసమే రేవంత్ యత్నం
- మరోమారు ఈటెల విమర్శలు

హైదరాబాద్,
సీఎం రేవంత్ రెడ్డి మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం డబ్బు సంచులు నింపుకోవడానికేనని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోమారు ఆరోపించారు. ఇప్పటివరకు నిర్మించిన మురుగు శుద్ధి కేంద్రాలు(ఎస్టీపీ)లను ప్రారంభించే తెలివి సీఎంకు లేదని దుయ్యబట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ -మిగతా 3లో



## ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం ప్రత్యేక యాప్

- యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్న పొంగులేటి

హైదరాబాద్
రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన -మిగతా 3లో




## పోలీసుశాఖ ఉక్కిరి బిక్కిరి

- నిన్న భార్యలు, ఇవాళ ఏకంగా పోలీసులు
- వరంగల్ జిల్లా మామునూరులో రోడ్డెక్కిన ఖాకీలు
- నల్లగొండ జిల్లా అన్నెపర్తిలోనూ పోలీసుల ఆందోళన
- ఇబ్రహీంపట్నం, మంచిర్యాలలో ఫ్యామిలీల ధర్నా
- ఆందోళనలతో మిన్నంటుతున్న బెటాలియన్లు
- వరుస నిరసనలతో పోలీసుశాఖ ఉక్కిరి బిక్కిరి

హైదరాబాద్:
రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలంటూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలు రక్షించాల్సిన పోలీసులే ఏకంగా రోడడెక్కుతున్నారు. వరంగల్ జిల్లా మమూనూరు క్యాంపులో మొదలైన ఆందోళన సెక్రటేరియట్ చేరింది. క్రమంగా రాష్ట్రంలోని అన్ని -మిగతా 3లో



## తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

- స్వచ్ఛమైన మంచి నీటినే సరఫరా చేయండి
- మిషన్ భగీరథ నిర్వహణలో లోపాలు రాకూడదు
- అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్,
తెలంగాణలో ఎక్కడా తాగునీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని మంత్రి సీతక్క ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. కోట్లాదిమంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయని.. అందుకే అధికారులు అంతా బాధ్యతతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని -మిగతా 3లో

## కమిషన్ల కోసమే


# కాళేశ్వరం నిర్మాణం

- అన్నికేసులపైనా విచారణ సాగుతున్నాయి
- అవినీతి నేతలను ఎవ్వరినీ వదిలే ప్రసక్తి లేదు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది
- కేబినేట్ విస్తరణ అధిష్ఠానం, సీఎం చూస్తారు
- త్వరలోనే పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడతాం
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్





న్యూఢిల్లీ,
కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం -మిగతా 3లో



## ఫిబ్రవరి 12నుంచి మేడారం మినీ జాతర

ములుగు,
దక్షిణభారత కుంభమేళాగా ఖ్యాతిగాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మల మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి నాలుగు రోజులపాటు ఈ మినీ జాతర జరగనుంది. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర జరుగుతుండగా.. అధిక సంఖ్యలో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వనంలో కొలువైన వనదేవతలు జనం మధ్యకు రావడంతో అడవి అంతా జనసంద్రమవుతుంది. మహా జాతర -మిగతా 3లో

## 200 కోట్లతో స్కిల్ యూనివర్సిటీ భవనాలు

- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ
- నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ
- ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మెగా
- కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింది 200 కోట్లు కేటాయింపు

హైదరాబాద్,
యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. -మిగతా 3లో



## జార్ఖండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనీ




**రాంచీ :** త్వరలో జార?ండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జార?ండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ వ్యవహరించనున్నారు. ఈమేరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రవికుమార్ వెల్లడించారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తన ఫొటోను ఈసీ వినియోగించుకునేందుకు ధోనీ సమ్మతి తెలిపారు. ఇతర వివరాలపై త్వరలోనే ఆయనతో సంప్రదింపులు జరుపుతాం. ఓటర్లలో ఓటుహక్కుపై చైతన్యం కలిగించేం దుకు ఆయన కషి చేస్తారని భావిస్తున్నాం' అని పేర్కొన్నారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కషి చేయనున్నారు. మొత్తం 81 స్థానా లకు నవంబరు 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగను న్నాయి. నవంబరు 23న ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ సైతం పూర్తయింది.

## 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశం



**న్యూఢిల్లీ,**
భారత రాజ్యాంగ స్వీకరణ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక ఉమ్మడి సమావేశం జరిగే అవకాశం ఉందని శనివారం అధికారులు వెల్లడించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ రజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26న అది అమలులోకి వచ్చింది. సంవిధాన్ సభకు చెందిన సెంట్రల్ హాలులో లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశం నవంబర్ 26న జరిగే అవకాశం ఉంది. నవంబర్ 26వ తేదీని ఇదివరకు జాతీయ న్యాయ దినోత్సవంగా పాటించేవారు. రాజ్యాంగ విలువల గురించి ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.

## శ్రీవారి ఆదాయం రూ. 3.78 కోట్లు



**తిరుపతి,**
తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. కలియుగ ప్రత్యక్షదైవం, ఆపదమొక్కులవాడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 5 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 56,501 మంది భక్తులు దర్శించుకోగా 21,203 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.78 కోట్లు వచ్చిందన్నారు.

## దండుపాళ్యం ముఠాలా తయారైంది

**- బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై జగ్గారెడ్డి ఫైర్**

**-హైదరాబాద్**
బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం ముఠాలాగా తయారైందని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అమెరికా, సింగపూర్ నుంచి సోషల్ మీడియా నడపడం కాదని%ౌ%దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలని సవాల్ విసిరారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సమస్యలపై పోరాడితే తప్పులేదనీ, కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తోందని విమర్శించారు. సీఎం అననివి అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీశ్‌రావుకు పిచ్చిపట్టిందని ఆరోపించారు.

# పోటీ కొత్తేమో.. పోరాటం కొత్త కాదు


**-ప్రియాంకాగాంధీ వాద్రా**
**-వాయనాడ్ ప్రజలనుద్దేశించి భావోద్వేగభరిత పోస్ట్**



**వాయనాడ్:**
ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాయ నాడ్ ఉప ఎన్నిక పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఈ లోక్‌సభ స్థానం నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా వాయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. " తాను ఎన్నికల్లో పోటీకి కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం కొత్త కాదని" తెలిపారు. "కొన్ని నెలల క్రితం నేను, మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరాల్‌మల్ వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకతి సష్టించిన బీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వం కోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటి వారి కోసం మీరు పడిన ఆరాటం.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్య సాహసాలే.. ఈరోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరఫున పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా" అని పేర్కొన్నారు."నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనా కురిపిస్తారని ఆశిస్తున్నా. చట్టసభలో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావొచ్చు. కానీ, ప్రజల తరఫున గళం వినిపించేందుకు చేసే పోరాటం మాత్రం కొత్త కాదు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా" అని ప్రియాంకా గాంధీ రాసుకొచ్చారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్లపై కమిటీ చర్చ

**15 లోగా వినతులు సమర్పించాలని సూచన**



**హైదరాబాద్,**
రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన మంజూరికి అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ, ప్రథమ సమావేశం శనివారం, బూర్గుల రామకృష్ణారావు భవనంలో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె .శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆంధ్రజ్యోతి ఎడిటర్, కె.శ్రీనివాస్ , సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ, అమీర్ అలీ ఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్, ఆర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్, కె .నరహరి, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి.యస్. జగన్ పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలను, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై ప్రాథమికంగా చర్చించింది. రాష్ట్రంలో నూతన మార్గదర్శకాలపై జర్నలిస్టు యూనియన్లు/అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుండి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలను ఆహ్వానించింది. నవంబర్ 15లోగా వాటిని సమాచార పౌర సంబంధాల శాఖ, జాయింట్ డైరెక్టర్‌కు అందజేయాల్సిందిగా కోరింది.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడి

**-సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యాలుగా.. వరుస దాడులతో బీభత్సం**
**- ఇద్దరు సైనికులు మృతి**
**- ఖండించిన ప్రపంచ దేశాలు**



టెహరాన్ : హిజ్బుల్లా చీఫ్ నస్రల్లాను హత్య చేసిందన్న ఆగ్రహంతో ఈ నెల 1న ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాదాపు 200 క్షిపణులతో దాడి చేసింది. దానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ శనివారం టెహరాన్‌పై దాడులకు పాల్పడింది. ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారు జామునుండే వరుస దాడులకు దిగింది. దాదాపు 20లక్ష్యాలపై దాడులకు పాల్పడింది. ఈ దాడులకు దాదాపు వంద విమానాలను బరిలోకి దింపింది. తమ వైమానిక రక్షణ వ్యవస్థలు ఆ దాడులన్నింటినీ విజయవంతం గా తిప్పికొట్టాయని ఇరాన్ పేర్కొంది. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు మరణించారని, కొన్ని ప్రాంతాల్లో పరిమిత నష్టం జరిగిందని పేర్కొంది. శుక్రవారమం తా జరిగిన పరిణామాలను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు ఎప్పటికప్పుడు తెలియజేశామని ఇజ్రాయిల్ అధికారి ఒకరు తెలిపారు. శనివారం నాటి ఆపరేషన్ గురించి జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్‌కు కూడా తెలియజేశామన్నారు. కాగా, ఇరాన్‌పై దాడిని సౌదీ అరేబియా, ఇరాక్‌లతో సహా పలు ముస్లిం దేశాలు తీవ్రంగా ఖండించాయి. పలువురు ప్రపంచ నేతలు ఈ దాడిని ఖండిస్తూ, ఇజ్రాయిల్ సంయమనంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్‌పై క్షిపణులను ప్రయోగించడానికి ఇరాన్ ఉపయోగించిన స్థావరాలనే లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ విమానాలు దాడులకు దిగాయని ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. చమురు స్థావరాలపై దాడి జరిగిందా? లేదా? అనేది వెంటనే తెలియరాలేదు. మరోవైపు ఇజ్రాయిల్ చర్యలపై స్పందించే విషయంలో తాము తొందరపడబోమని ఇరాన్ ఎంపీ అహ్మద్ ఆజమ్ వ్యాఖ్యానించారు. అలాగే వెనుకాడబోమని కూడా స్పష్టం చేశారు. 'మమ్మల్ని మేం రక్షించుకునే హక్కు మాకు వుంది. అందుకు తగినట్లే స్పందిస్తాం.' అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ పోలీసు కాన్వారుపై దాడి

**10మంది పోలీసు అధికారుల మృతి**

రెస్టివ్ ఆగేయ ఇరాన్‌లో శనివారం పోలీసు కాన్వారుపై జరిగిన దాడిలో 10మంది అధికారులు మరణించారని స్థానిక మీడియా తెలిపింది. ఇరాన్ రాజధాని టెహరాన్‌కు 1200 కిలోమీటర్ల దూరంలో గోహర్ కుహ్‌లో ఈ దాడి జరిగిందని పేర్కొంది. కొంతమంది దుండగులు ఈ దాడికి పాల్పడ్డారని ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇర్నా వార్తా సంస్థ వెల్లడించింది. అంతకుమించి వివరాలు పేర్కొనలే దు. ఈ దాడికి సంబంధించి అనుమానితులెవరినీ గుర్తించలేదు. ఏ గ్రూపు కూడా ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించలేదు. ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో ఈ దాడి కూడా చోటు చేసుకోవడం గమనార్హం.

## అవమానం భరించలేక విద్యార్థి ఆత్మహత్య



**-చేర్యాల**
అవమానం భరించలేక ఓ విద్యార్థి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని శభాష్‌గూడెం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పట్టణ కేంద్రంలోని వికాస్ గ్రామర్ హైస్కూల్‌లో గాడిపల్లి మనోజ్ 8వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం పరీక్ష సందర్భంగా సెల్‌ఫోన్‌లో చూస్తూ రాస్తున్నాడని గమనించి మనోజ్‌పై ప్రిన్సిపాల్ చేయిచేసుకున్నారు. దాంతోపాటు తండ్రిని స్కూల్‌కి పిలిపించారు. అదే విషయంపై తండ్రి కూడా తోటి విద్యార్థుల ముందే మందలించడంతో అవమానంగా భావించాడు. అనంతరం పాఠశాల నుంచి తన స్వగ్రామం శభాష్ గూడెం వచ్చి చెట్టుకు ఉరేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు

**తిరుపతి,**



తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజ్ పార్క్, వైస్రాయ్ హోటల్ సహా మరో రెండు ప్రాంతాలకు తాజాగా బాంబు బెదిరింపుల మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో ఆయా హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ వెంకట నారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఎక్కడా పేలుడు పదార్థాలు దొరకలేదు. దీంతో వాటిని ఫేక్ మెయిల్స్‌గా పోలీసులు నిర్ధారించారు. అనంతరం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తిరుపతిలో నాలుగు రోజుల క్రితం కూడా ఈ నాలుగు హోటళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి.

# సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు

(మొదటి తరువాయి)

సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్బి అనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్శిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొడంగల్ నుంచే రేవంత్ పతనం

(మొదటి తరువాయి)

పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమిషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టుడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి తరువాయి)

కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టారని.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శుభవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్షి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు.

# 200 కోట్లతో స్కిల్ యూనివర్సిటీ భవనాలు

(మొదటి తరువాయి)

యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది. సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మేఘా కంపెనీ నిర్వాహకులు చర్చలు జరిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు.

# మూసీ బ్యూటిఫికేషన్ కల

(మొదటి తరువాయి)

పరిధిలోని టీకేఆర్ కాలనీలో మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న ఈటల.. ప్రజల దృష్టి మళ్లించేందుకే హైడ్రా, మూసీ పేరుతో కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. పేదలకు అన్యాయం చేసి పెట్టుబడిదారులకు వత్తాసు పలకడం సీఎం రేవంత్ రెడ్డికే చెల్లిందని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిజస్వరూపం తెలిసేందుకు ఆరేళ్లు పడితే.., రేవంత్ దుర్బుద్ధి ఆరు నెలల్లోనే బయట పడిందన్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలనకు మంచి రోజులు ముగిశాయన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదన్నారు. మూసీలో విషపదార్థాలు, రసాయనాలు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం ప్రత్యేక యాప్

(మొదటి తరువాయి)

కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

# ఫిబ్రవరి 12నుంచి మేడారం మినీ జాతర

జరిగిన మరుసటి సంవత్సరం చిన్న జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇవాళ సమావేశమైన పూజారులు.. మినీ జాతర తేదీలను ప్రకటించారు.

# తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

(మొదటి తరువాయి)

హెచ్చరించారు. గత వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని స్పష్టం చేశారు. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లాల వారీగా అధికారులతో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా గ్రామీణ మంచి నీటి సరఫరా వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిల్వలు ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకల్ సోర్స్‌ల మీద దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్వో ఎలాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ భగీరథపై వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు డిపెండ్ అవుతున్నారని అన్నారు. ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలి. మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. ప్రతి గృహానికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టాలి. మిషన్ భగీరథ ట్యాంకులను తరచూ శుభ్ర పరచాలి. మిషన్ భాగీరథ పైప్ లైన్ల లీకేజీని అరికట్టాలి. తాగునీటి సరఫరాపై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించండి.నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూట్ చేయండి. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్‌ను రూపొందించు కోవాలి. ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ఎలాన్ ఉండాలి. ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీరు రాకపోతే ప్రత్యామ్నాయం చేసుకోవాలి. మోటు పాట్లు సవరించుకొని పనితనాన్ని మెరుగుపరుచు కోవాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# పోలీసుశాఖ ఉక్కిరి బిక్కిరి

(మొదటి తరువాయి)

బెటాలియన్లకు పాకుతోంది. అయితే ఇవాళ మామునూరు బెటాలియన్ ఆవరణలో ఏకంగా యూనిఫాం ధరించిన పోలీసులే నిరసనకు దిగారు. టీజీఎస్పీ వద్దు ఏక్ పోలీస్ ముద్దు, టీజీఎస్పీకో హటావో.. ఏక్ పోలీస్ బనావో అంటూ నినాదాలు చేశారు. అటు నల్లగొండ జిల్లా అన్నెపర్తి బెటాలియన్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై కానిస్టేబుళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ రూరల్ ఎస్సై సైదాబాబును సస్పెండ్ చేయాలని నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా నోటికి వచ్చినట్టు మాట్లాడారని ఆరోపించారు. తక్షణమే సైదా బాబుని సస్పెండ్ చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అయితే బందోబస్తు విధుల్లో ఉన్న సైదాబాబు వద్దకు కానిస్టేబుళ్లు రావడంతో.. బెటాలియన్ అధికారులు అతడిని అక్కడిని నుంచి పంపించేశారు. ఏకంగా యూనిఫాంలో ఉన్న పోలీసులే ఆందోళనకు దిగడం హాట్ టాపిక్ గా మారింది. ఈ పరిణామం రాష్ట్ర పోలీసుశాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. చాలా కాలంగా ఈ విధానం అమల్లోనే ఉన్నా.. ఇప్పుడే పోలీసులు ఎందుకు ఆందోళన చేస్తున్నారనే చర్చ మొదలైంది. ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ల వద్ద ఇవాళ కూడా ఆందోళనలు చోటు చేసుకున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ... వ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు ఆందోళన చేశాయి. అటు మంచిర్యాల జిల్లా గుడిపేట్ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జిపై ఆందోళనకు దిగాయి. బ్రిటీష్ కాలం నాటి మాన్యువల్ ఇప్పటికీ నడుస్తోందని, దానిని రద్దు చేయాలని, తమిళనాడు లాంటి సంస్కరణలు తీసుకు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీసు బెటాలియన్లు 13 ఉన్నాయి.

# సంపాదకీయం

## ఆర్థిక విధానాలను ఎన్‌డి పక్షాలు చర్చించాలి !

గత దశాబ్ద కాలంగా మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నాయి. ధరలు పెరగడం, పేదలు చితికి పోవడం అన్నది సమాంతరంగా సాగుతోంది. అయినా కిందిస్థాయిలో ఏం జరుగు తున్నదో తెలుసుకోలేక పోతున్నారు. కనీసం ఇప్పటికైనా ఎన్‌డిఎ పక్షాలు ఆలోచనచేయాలి. ప్రజలపై మోపుతున్నా భారాలను తగ్గించాలి. ధరల పెరుగుదలపై చర్చించాలి. మోడీ ఆర్థిక విధానాలను చర్చించాలి. లేకుంటే ఎన్‌డిఎ పక్షాలు కూడా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదు. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడుతున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితికి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఆలోచన చేయడం లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది బిజెపి పాలకులు ఆలోచన చేయాలి. ఎన్‌డిఎ భాసగ్వామ్య పక్షాలైన టిడిపి, జనసేన, ఇతర పార్టీలు కడా దీనిని విశ్లేషించాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దుకుందామన్న లక్ష్యాన్ని ప్రకటించడం లేదు. ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ కేవలం తాను అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రజలు ఆమోదించారంటూ, చెప్పు కోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. కేవలం కాంగ్రెస్ ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. ఆహరధాన్యాల ధరలు తగ్గాలి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు విశ్వాసం ఉంటే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని మొన్నటి ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు కొద్దిగా రుచి చూపారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని తొలగించలేకపోతున్నామని గమనించాలి. సంస్కరణలంటే ప్రజల జీవన ప్రమాణాలు మారాలని గుర్తుంచుకోవాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకోవడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి సవాలు ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. హర్యానాలో మళ్లీ అధికారం నిలబెట్టు కోవడం..బిజెపికి ప్రజలు వత్తాసు పలుకుతున్నారని అనుకోరాదు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడానికి కాశ్మీర్, హర్యానా ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం. తాము ప్రవచిస్తున్న సంస్కరణలు ఎక్కడ దారితప్పాయో గమనించాలి. పివి నరసింహారావు లాగా సంస్కరణలు ప్రజలకు ఎందుకు మేలు చేయలేకపోతున్నాయో పరిశీలన చేయాలి. ఇప్పటికైనా నోట్లరద్దు,జిఎస్టీ విపరిణామాలను విశ్లేషించుకోవాలి. విమర్శలను హెచ్చరికగా తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే సంస్కరణలను అమలు చేయాలి. అప్పుడే బిజెపి తన అస్తిత్వాన్ని నిలుపుకోగలదు. ఇకపోతే అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదు. పదేళ్లు కావస్తోంది. స్వయం ఉపాధి పేరుతో నిరుద్యోగులను మభ్యపెడు తున్నారు. గత పదేళ్లలో.. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక విధానాలతో వేలాది పరిశ్రమలు మూతపడడానికి కారణం అయ్యారు.బిజెపి ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష విధానాలు రోజురోజుకు ప్రమాదకరంగా మారుతున్నాయి. పెరుగుతున్న అధిక భారాలు, పన్నులు, నిరుద్యోగం, నూతన విద్యావిధానం, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, రాజ్యాంగ వ్యవస్థల్లో అనుచిత జోక్యం, రక్షణ రంగంలో ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కారణంగా కనీసం 6 కోట్ల మందికి ఉపాధి పోయిందని అంచనా. అన్ని సంస్థలను ప్రైవేటుకు అప్పగించే పనిలో మాత్రం వేగం పెంచారు. రైల్వేరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మివేసే ప్రయత్నం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, దిగుబడిలేక ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో ఉపాధి లేక వేలాదిమంది ఆకలితో అలమటించారు. ఆసుపత్రులకు డబ్బులు కట్టలేక ఆస్తులు అమ్ముకున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆనాటి పరిస్థితులను చూసి చలించిన ఎందరో వారిని దగ్గరికి తీసి, వారి ఆకలిని తీర్చి వారిని వారి గమ్యస్థలాలకు చేర్చే ప్రయత్నం చేశాయి. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గాలికొదిలేసింది. మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి విధానాలను వ్యతిరేకించకుండా అనుకూల రాజకీయాలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు, కానుకలు సమర్పిస్తూ వారిని మరింత సంపన్నవంతం చేయడం దారుణం. భారత రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం సగటున ఏడాదికి రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలు సంపన్నులకు రద్దయ్యా యన్నది గుర్తించాలి. కార్పొరేట్లు తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల బ్యాంకు రుణాల్లో కేవలం రూ. 1.61 లక్షల కోట్లు మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో వసూలు చేశారు. అంటే బ్యాంకులు రూ.2.85 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇలా బ్యాంకుల సొమ్ము కార్పొరేట్ల పాలు అవుతోంది. మోడీ ప్రభుత్వం వచ్చాక పరోక్ష పన్నులను, సెస్సులను పెంచి జనంపై భారాలు పెంచి, ప్రత్యక్ష పన్నుల్లో కార్పొరేట్లకు వివిధ రూపాల్లో రాయితీలు కల్పిస్తోంది. బడ్జెట్లో దాదాపు 8శాతం కార్పొరేట్ పన్ను రాయితీల ద్వారా వారికి లక్షల కోట్ల రూపాయల లబ్ది చేకూర్చింది.

# సరిహద్దుపై సయోధ్య సాధ్యమేనా?

చైనా మహా నాయకుడడు మావో గురించి అనేక ఐతిహ్యాలు ఉన్నాయి. నాకు బాగా ఇష్టమైనది: అమెరికా పాత్రికేయుడు, సుప్రసిద్ధ 'రెడ్‌స్టార్ ఓవర్ చైనా' గ్రంథకర్త ఎడ్గార్ స్నో కాబోలు ఒకసారి మావోను 'మానవాళి చరిత్రపై ఫ్రెంచ్ విప్లవం ప్రభావం ఏమిటి?' అని ప్రశ్నించగా ఆయన కొంచెంసేపు ఆలోచనామగ్నుడై 'ఇప్పుడే చెప్పలేము' అని అన్నారట. చైనా వేచి ఉంది. చాలా ఓర్పు గల దేశమది. ప్రపంచంలో రెండో పెద్ద ఆర్థిక వ్యవస్థ తమది అని గొప్పలు చెప్పుకోదు. ప్రపంచ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రభవించేందుకు ఒక నిర్దిష్ట తేదీని చైనా నిర్దేశించుకోలేదు. ప్రపంచ అగ్రగామిగా ఆవిర్భవిస్తున్న దేశంలో అటువంటి గుణ విశేషాలు అరుదు. మరో పార్శ్వం నుంచీ చైనాను చూద్దాం. అది ప్రజాస్వామిక వ్యవస్థ కాదు. ప్రజాస్వామిక దేశాలలో అందరికీ లభించే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు చైనా ప్రజలకు లేవు. చైనాకు భిన్నంగా భారత్ చాలవరకు ఒక ప్రజాస్వామిక దేశం. నిత్యం ఒక క్రమబద్ధమైన అరాచకంతో కోలాహలంగా ఉంటుంది. జగడాలకు జనులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. భారత్‌లో చిన్న చిన్న సాఫల్యాలకే పెద్ద ఎత్తు విజయోత్సవాలు జరుపుకోవడం పరిపాటి. ఉదాహరణకు ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో మన దేశానికి లభించిన పతకాలు ఎన్నో చూడండి: అమెరికా 40 స్వర్ణ, 44 రజత, 42 కాంస్య పతకాలను గెలుచుకున్నది. చైనాకు 39 స్వర్ణ, 27 రజత, 24 కాంస్య పతకాలు లభించాయి మరి మనకో? ఒలింపిక్ పతకాలను గెలుచుకోవడంలో 71వ స్థానంలో ఉన్న భారత్‌కు స్వర్ణ పతకాలు పూజ్యం, 1 రజత, 5 కాంస్య పతకాలు లభించాయి. అమెరికా, చైనాలో కంటే మన దేశంలోనే వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి! హిమాలయ పొలిమేరలో వాస్తవాధీన రేఖ (ఎల్ఎసి) వెంబడి గస్తీ ఏర్పాట్ల విషయమై కొద్ది రోజుల క్రితం కుదిరిన ఒప్పందాన్ని భారత్, చైనాలు ప్రకటించిన వైనాలను గమనిస్తే రెండు దేశాల మనోవైఖరులలో వ్యత్యాసం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. మే 2020లో సంభవించిన ఘర్షణల అనంతరం ఉభయ దేశాల మధ్య చోటుచేసుకున్న తొలి సానుకూల పరిణామం ఆ ఒప్పందమే. భారత్ తరపున మన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విలేఖర్ల సమావేశంలో మాట్లాడారుబీ విదేశాంగమంత్రి ఒక ఇంటర్వ్యూ ఇచ్చారుబీ సైనిక దళాల ప్రధానాధికారి ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆ




ఒప్పందం గురించి ప్రస్తావించారు. 'మే 2020కు ముందు నాటి పరిస్థితులకు మళ్లామని' విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. అయితే సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మనోజ్ పాండే ఇలా చెప్పారు: 'ఏప్రిల్ 2020 నాటి యథా పూర్వస్థితి తిరిగి నెలకొనాలని మనం కోరుకుంటున్నాం. ఆ పరిస్థితులు నెలకొన్న తరువాత ఉద్రిక్తతల సడలింపు, బలగాల ఉపసంహరణ, వాస్తవాధీన రేఖ వెంబడి మామూలు పరిస్థితుల నిర్వహణ మొదలైన అంశాలపై శ్రద్ధ చూపుతాం'. చైనా తరఫున ఆ దేశ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఒప్పంద యథార్థాలను తెలుపుతూ ఒక ప్రకటన చేశారు. 'సరిహద్దులకు సంబంధించిన వ్యవహారాలపై దౌత్య, సైనిక వర్గాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకుంటున్నాయి. సరిహద్దు సంబంధిత వివాదంపై రెండు దేశాలు ఇప్పుడు ఒక పరిష్కారానికి వచ్చాయి. దాని పట్ల చైనా సానుకూల వైఖరితో ఉన్నది. తదుపరి దశలో చైనా ఆ పరిష్కారాన్ని అమలుపరిచేందుకు భారత్‌తో కలిసి చైనా పని చేస్తుంది'. అయితే ఎలా పని చేస్తుందనే విషయమై వివరాలు వెల్లడించేందుకు ఆయన నిరాకరించాడు. సరే, గత ఆదివారం (20, అక్టోబర్) దాకా ఉన్న పరిస్థితిని గుర్తు చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. మార్చి-ఏప్రిల్ 2020లో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ దళాల వాస్తవాధీన రేఖను దాటి భారత భూభాగాల్లోకి చొరబడ్డాయి. ఈ దురాక్రమణ మే 5, 2020న భారత్ దృష్టికి వచ్చింది చొరబాటుదారులను వెనక్కి తిప్పికొట్టే క్రమంలో 20 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చైనా పక్షాన కచ్చితంగా తెలియని సంఖ్యలో సైనికులు చనిపోయినట్టు తెలుస్తుంది. జూన్ 19, 2020న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తన ముగింపు సమావేశంలో ఆయన ఈ అప్రతిష్ఠాకర వ్యాఖ్యలు చేశారు: 'బయటి వ్యక్తులు ఎవరూ భారత భూభాగంలోకి చొరబడలేదు. బయటివారు ఎవరూ భారత్ లోపల లేరు'. అయితే మన సైనిక దళాలు మే 2020కు పూర్వం నిత్యం గస్తీ తిరిగిన దాదాపు 1000 చదరపు కిలోమీటర్ల ప్రాంతంపై భారత్‌కు ఇంకెంత మాత్రం ఎలాంటి నియంత్రణ లేదని పలువురు సైనికాధికారులు, రక్షణ వ్యవహారాల నిపుణులు ఘంటాపథంగా చెప్పుతున్నారు. కఠోరమైన విషయమేమిటంటే గల్వాన్ లోయ అంతా తమదేనని చైనా వాదిస్తోంది. వాస్తవాధీనరేఖ విషయమై భారత్‌లో స్పష్టత లోపించిందని విమర్శిస్తోంది. హాట్ స్ప్రింగ్స్ ప్రాంతానికి సంబంధించి ఒక్క అంగుళం కూడా భారత్‌కు చెందదని చైనా నిక్కచ్చిగా అంటోంది. డెమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాలపై చర్చలు జరపాలని భారత్ డిమాండ్ చేస్తుండగా చైనా నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోంది. భారత్‌తో 3,448 కిలోమీటర్ల పొడవునా ఉన్న సరిహద్దులోని అక్సాయిచిన్ ప్రాంతంలో సైనిక స్థావరాలను చైనా భారీ ఎత్తున ఏర్పాటు చేస్తోంది. వాస్తవాధీన రేఖ దాకా 5జి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తోంది. పాంగోంగ్ సో నదిపై ఒక వంతెనను నిర్మించింది. పెద్ద ఎత్తున సైనిక సామగ్రి, సైనిక దళాలను పెద్ద ఎత్తున వాస్తవాధీన రేఖ వెంబడి మోహరించింది మన అధికారిక వైఖరి ఏమిటో చూద్దాం. ఇంతకు ముందున్న పరిస్థితి అంటే మే 2020కు పూర్వ స్థితిని పునరుద్ధరించినట్టు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది సైనిక దళాల ఉపసంహరణ, ఉద్రిక్తతల సడలింపు మొదలైన పదాలు ప్రభుత్వ ప్రకటనలలో ఉంటున్నాయి. ఏమైనా మన ప్రభుత్వం గొప్ప ఓర్పు, గట్టి పట్టుదల చూపిందని చెప్పవచ్చు. అయినా గస్తీ సంబంధిత ఒప్పందం నిజంగా ఉంటే అందులో 'ఇంతకు ముందున్న పరిస్థితి' అనే మాటకు బదులు 'కీలకమైన పురోగతి' అనే మాటను వాడాలని చైనా పట్టుబట్టి ఉండేది కాదూ? చైనా ఎప్పుడు ఏ విధంగా ప్రవర్తిస్తుందనేది ఒక సందిగ్ధ విషయం.

# ఎన్నికల వేళ...!

అమెరికా అధ్యక్ష ఎన్నికలు మరింత దగ్గరకొచ్చిన తరుణంలో, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మీద వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కథనాన్ని ప్రచురించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో రెండేళ్ళనుంచి ఎలాన్ మస్క్ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని, వ్యక్తిగత అంశాలనుంచి వ్యాపార వాణిజ్యాలు, యుద్ధాలు, అంతర్జాతీయ సంబంధాలు కూడా వారిద్దరూ చర్చించుకుంటున్నారని వాల్‌స్ట్రీట్ జర్నల్ ఆరోపించింది. మస్క్‌తో వ్లాదిమిర్ పుతిన్ ఒక సందర్భంలో చైనాకు అనుకూలంగా మాట్లాడారని, స్టార్‌లింక్ శాటిలైట్ నెట్‌వర్క్‌ను తైవాన్ మీద యాక్టివేట్ చేయకుండా చైనాకు సహకరించమని చెప్పారని సదరు పత్రిక రాసింది. పుతిన్‌తో మస్క్ సాన్నిహిత్యం పతాకస్థాయిలో ఉన్నదని ఈ కథనం సారాంశం. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు తన స్టార్‌లింక్ ద్వారా ఎలాన్‌మస్క్ సహకరిస్తున్నాడని ఇప్పటికే ఆరోపణలు రావడం, అవన్నీ అబద్ధాలని ఈ టెస్లా అధినేత ఖండించడం తెలిసిందే. ఈ కొత్త కథనాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి కొట్టిపారేశారు. గతంలోనూ పుతిన్‌తో మస్క్ మాట్లాడారన్న ఆరోపణలు రావడం, అవి నిజం కాదని రష్యా అనడం తెలిసిందే. 2022లో ఒకే ఒక్కసారి వారిద్దరి మధ్యా అది కూడా అంతరిక్షరంగానికి సంబంధించి మాత్రమే సంభాషణ జరిగిందని రష్యా అప్పట్లో చెప్పింది. అయితే, రష్యా అధ్యక్షుడితో మస్క్ సంబంధాల గురించి, కీలకమైన అంశాలతో వెలువడిన ఈ వాల్‌స్ట్రీట్ కథనం దేశభద్రతకు సంబంధించి అమెరికా ప్రభుత్వానికి పరోక్షంగా ఓ సవాల్ విసిరింది. స్పేస్ ఎక్స్ సహా మస్క్‌కు చెందిన చాలా సంస్థలు అమెరికా సైన్యంతోనూ, ప్రభుత్వ సంస్థలతోనూ భాగస్వామ్యంలోనూ, విస్తృతమైన లావాదేవీల్లోనూ ఉన్న విషయం తెలిసిందే. దాదాపు మూడువందలకోట్ల డాలర్ల ఒప్పందాల కారణంగా, మస్క్ సంస్థల వద్ద అత్యంత కీలకమైన సమాచారం ఉంటుంది. ప్రభుత్వ విభాగాలన్నీ ఆయన స్టార్‌లింక్ సేవలను వినియోగించుకుంటున్నాయి. కనుక, పుతిన్‌తో సాన్నిహిత్యం మీద ఈ కొత్త కథనం చిన్న విషయమేమీ



కాదు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నూ, ఆయన మళ్ళీ అధ్యక్షుడు కావడానికి కోట్లు కుమ్మరిస్తున్న ప్రపంచ కుబేరుడు మస్క్‌నీ ఏకకాలంలో గురిపెట్టిన కథనం ఇది. అమెరికా బద్ధశత్రువు పుతిన్‌తో ట్రంప్‌కు అవధులు లేని దోస్తీ ఉన్నదని, ట్రంప్ తొలి విజయంలోనూ పుతిన్ హస్తం ఉన్నదని అప్పట్లోనే అనేక కథనాలు వచ్చాయి. గత ఎన్నికల్లో ఆఖరుక్షణం వరకూ ఆయనను నిలబెట్టేందుకు పుతిన్ రహస్య కుట్రలు చేశారన్న విమర్శలూ వచ్చాయి. అమెరికా అధ్యక్షుడుగా దిగిపోయిన తరువాత కూడా ట్రంప్%-%పుతిన్ మధ్య రహస్యబంధం కొనసాగుతోందని చాలా కథనాలు వచ్చాయి. పాత్రికేయుడు బాబ్‌వూడ్‌వర్డ్ తన పుస్తకంలో, పుతిన్‌కు ట్రంప్ కొవిడ్ టెస్ట్ కిట్లు పంపించారని, ఇద్దరూ రోజూ చాటింగ్ చేసుకుంటారని రాశారు. కొవిడ్ కిట్లు పంపిన మాట నిజమే కానీ, టచ్‌లో ఉండటం మాత్రం అబద్ధమని రష్యా అంటోంది. ట్రంప్‌కు వ్యతిరేకంగా సాగుతున్న పలువిచారణల్లో అమెరికా అంతర్గత వ్యవహారాల్లో పుతిన్ జోక్యం, పదవీచ్యుతుడైన తరువాత పుతిన్‌తో సంబంధాల అంశం కూడా ఉన్నాయి. ఇప్పుడు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడైన మస్క్ సైతం శత్రువు చేయి కలిపాడని అంటోంది. తాను రేపు అధికారంలోకి వస్తే మస్క్‌కు సమస్త వ్యవస్థలను ప్రక్షాళించే కీలకమైన పదవిని కట్టబెడతానని ట్రంప్ గతంలోనే ప్రకటించారు. మంత్రికావచ్చు లేదా సలహాదారుగా చక్రం తిప్పవచ్చు అని ముందే ప్రకటించారు. ట్రంప్ అధ్యక్షుడైతే సెల్ఫ్ డ్రైవింగ్ కార్లకు సంబంధించిన నిబంధనల సడలింపు సహా తాను ఏయే ప్రతిపాదనలు చేయబోతున్నానో మస్క్ కూడా సెలవిచ్చారు. తాను అధికారంలోకి రాగానే ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుందని ట్రంప్ హామీ ఇవ్వడం, ఉక్రెయిన్ కొన్ని భూభాగాలను రష్యాకు వదులుకొని, నాటోలో చేరనని హామీ ఇవ్వాలంటూ మస్క్ ప్రతిపాదించడం తెలిసిన విషయాలే. ఉక్రెయిన్‌తో యుద్ధంలో తన స్టార్‌లింక్ సాటిలైట్ సర్వీసుల ద్వారా రష్యాకు కీలకమైన సమయాల్లో మస్క్ సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ప్రస్తుతం ట్రంప్ పక్షాన మస్క్ స్వయంగా ఎన్నికల ప్రచారంలోకి దిగడమే కాక, వందలకోట్ల డాలర్ల విరాళాలు ఇస్తున్నారు. కీలకమైన రాష్ట్రాల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఏవేవో పథకాలు, ప్రతిపాదనలతో డబ్బు ఎరవేస్తున్నారు. అమెరికా ఓటర్లమీద మస్క్ విన్యాసాలు, ఈ సరికొత్త కథనం ఏ మేరకు ప్రభావితం చూపుతాయో తెలియదు. కానీ, పరుగుపందెంలో విజేత ఎవరో తేలిపోతున్న ఈ ఆఖరుక్షణంలో ప్రత్యర్థుల పక్షాన ఇటువంటి కుట్రకథనాలు రావడంలో ఆశ్చర్యమేమీ లేదు అని రష్యా చేసిన వ్యాఖ్య మాత్రం విచిత్రమైనది.

# మా భూమిని కబ్జా నుంచి కాపాడండి


**-సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాకేష్ రెడ్డి , ఉదయ్ శేఖర్ రెడ్డి లు**

**-మా భూమి ఎకరాల 18 ,19గుంటలను పోలీసులు కబ్జాదారులకు ఇప్పించారు**




ప్రజా స్వేచ్ఛఅక్టోబర్ 26:
50 ఏళ్లుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉన్న తిరుమలగిరిలో 398, 399, 409, 410, 411/1, 411/2, 579 సర్వే నంబర్లలో మా పట్టా భూమి ఉందనీ అందులో గోడౌన్, షెడ్‌లకు అనుమతులు తీసుకుని కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు, అలాగే మున్సిపల్, రెవెన్యూ రశీదులు కూడా ఉన్నాయని తెలిపారు. కొందరు దుర్మార్గులు కబ్జా కోసం వచ్చినపుడు పోలీసులను సంప్రదించామనీ మా డాక్యుమెంట్స్ ను పరిశీలించి మీదే పొజిషన్, మీదే టైటిల్ అని సీఐ అన్నారు. కానీ కబ్జాను ఆపలేదన్నారు,సీఐ సూచన మేరకు తాము రాచకొండ సీపీని కలవగా సీపీ మమ్మల్ని బెదిరించారనీ పైగా ఆయన మైనంపల్లి హన్మంతరావు ద్వారా సీఎం రేవంత్ బ్రదర్స్‌ను కలవాలని చెప్పారని ఆరోపించారు,రూ. 500 కోట్ల ఆస్తి వెళ్లి సెటిల్చేసుకోవాలనిచెప్పగా డీజీపీకి ఫిర్యాదు చేశామన్నారు.మా షెడ్‌లు మెడికల్ ఎక్విప్ మెంట్ ధ్వంసం చేసి స్క్రాప్ కింద అమ్మేశారనీ వారు ఆరోపించారు.ఇప్పటికీ వంద మంది ఆయుధాలతో మా స్థలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారనీ అడ్వకేట్ నైన నా పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటీ..? కష్టం వస్తే పోలీసులకు చెప్పుకుంటామనీ మరి అలాంటిది పోలీసులే దగ్గర ఉండి భూమి ఎలా కబ్జా ఇప్పిస్తారనీ వారు ప్రశ్నించారు,50 ఏళ్లు గా లీగల్ గా పొజిషన్‌లో ఉన్నాం .ఎవరి దగ్గరికో మేము ఎందుకు వెళ్ళాలి ?ఏమైనా అంటే సీఎం బ్రదర్స్.. ఫాయిమ్‌ను కలవండని పోలీసులు చెప్తున్నారనీ తాము ఎందుకు ఎవరుని కలవాలంటూ ప్రశ్నించారు,అలాగే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని మాకు పొజిషన్ ఇప్పించి న్యాయం చేయాలనీ వారు డిమాండ్ చేస్తున్నారు,

## తాటి చెట్టు పై నుండి జారీ గీత కార్మికునికి గాయాలు



ప్రజా స్వేచ్ఛ సంస్థాన్ నారాయణపురం మండలం అక్టోబర్ 26:
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బద్దం జంగయ్య గౌడ్ (48) వృత్తిరీత్యా గీత కార్మికుడు. శనివారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా మోపు జారీ కింద పడటంతో పై నుండి క్రింద పడాడు. తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయాలతో బాధపడుతు చికిత్స పొందుతున్న గీత కార్మికున్నీ ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.ల

## ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ సుధీర్ బాబు



ప్రజా స్వేచ్ఛ రంగారెడ్డిజిల్లా. అక్టోబర్ 26:
రంగారెడ్డిజిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను శనివారం నాడు రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డ్స్ ను పరిశీలించారు, దీంతో పాటు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అలాగే సీసీటీవీల నిర్వహణ, రిసెప్షన్, పెట్రోలింగ్ విభాగాల పని తీరును సమీక్షించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆదిభట్ల ఐటీ సెక్టార్ ఏరియా కావడంతో పోలీస్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని సీపీ సుధీర్ బాబు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డి, ఏసీపీ రాజు,సీఐ రాఘవేందర్ రెడ్డి లు, స్టేషన్ ఎస్ ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తో అఖిలపక్షం భేటీ

**-పరిశ్రమ పై వచ్చిన వ్యతిరేకతను వాస్తవ నివేదిక సమర్పించాలి**



ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 26 రామన్నపేట మండలం:
అంబుజా-ఆదాని సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, 23న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన పూర్తి స్థాయి రిపోర్టును యదావిదంగా పంపించి, పరిశ్రమను ఏర్పడకుండా చర్య, తీసుకోవాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగి ని కోరారు.శనివారం రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక ,అఖిలపక్షం నాయకులతో కలిసి కలక్టరేట్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగికి కలిసి పరిశ్రమ ఏర్పడితే కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడే ప్రమాదముందని అన్ని గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించారని, వచ్చిన ప్రజాభిప్రాయ సేకరణను, వాస్తవికంగా పంపిస్తే పరిశ్రమ ఏర్పడదని అన్నారు.రామన్నపేట మండల ప్రజల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి,పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో-కన్వీనర్ యం.డి రెహాన్,కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్,బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ,టీడీపీ మండల నాయకుడు ఫజల్ బేగ్,అఖిలపక్షం నాయకులు బోయిని ఆనంద్,యండి. అక్రం, కందుల హనుమంతు, జమీరొద్దీన్, గుర్క శివ,సుక్క శ్రవణ్, గుండాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శివ చౌదరి...




కూకట్ ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ ముప్పా విజయ బాబుని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి, బచ్చు మల్లిలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అకాల వర్షాలతో పంట నేలకొరిగిన రైతులను ఆదుకోవాలి





**-వ్యవసాయ శాఖ కమిషనరేట్లో ఉప సంచాలకులు విజయ్ కుమార్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్**




ప్రజా స్వేచ్ఛఅక్టోబర్ 26:
నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో ఆకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన వరి పంట నేలకొరగడంతో ఆరుగాలం శ్రమించిన రైతు కన్నీరు పెట్టుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ వ్యవసాయ శాఖ కమిషనరేట్లో ఉప సంచాలకులు విజయ్ కుమార్ గారిని కలిసి పత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూపాయలు 30,000 ఇవ్వాలని,వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసుకున్న రైతులకు ఈ అకాల వర్షం తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన వారి వివరాలు సేకరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డిని పరామర్శించిన శేరి సతీష్ రెడ్డి...



ప్రజా స్వేచ్ఛఅక్టోబర్ 26:
కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి మోకాళ్ళ సర్జరీ చేయించుకున్న నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి శనివారం వారి ఇంటి వెళ్లి పుష్పారెడ్డిని పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర, రాజేష్ గౌడ్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వేపచెట్టు



నూతనకల్, ప్రజా స్వేచ్ఛే అక్టోబర్ 26:
నూతనకల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ పక్కన, పాత ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా ఉన్న వేపచెట్టు ప్రమాదకరంగా ఉండడంతో స్థానికులు భయాందోళన గురవుతున్నారు.. వేప చెట్టు కొమ్మలు చెట్టు పక్కనే ఉన్న కరెంటు స్తంభానికి ఆనుకుని ఉండటంతో క్షణక్షణం షార్ట్ సర్క్యూట్ అవుతూ మెరుపులు మెరుస్తూ ఉన్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని చుట్టుపక్కల ఇళ్లలో ఉండే వారు భయాందోళనకు గురవుతున్నారు.. ఎలాగైనా అధికారులు దానిపైన చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా చెట్టును తొలగించి ప్రమాదం చర్యలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు..

## సిపిఎం పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ధర్నాలు

**-కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల నాగమల్లు**



ప్రజా స్వేచ్ఛ నూతనకల్ అక్టోబర్ 26:
నూతనకల్ సిపిఎం పార్టీ తన ఉనికిని కాపాడడం కోసమే ధర్నాలు ఉద్యమాలు చేపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల నాగమలు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్పకుంట్లలో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను నిర్లక్ష్యంతో పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే పంచాలని ధర్నాలు, ఉద్యమాలు చేయడం సరైనది కాదని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో డబల్ బెడ్ రూమ్ లకు సంబంధించి ఈ గ్రామంలో సుమారు 160 మంది తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారని అట్టి దరఖాస్తులను మాత్రమే పరిశీలించి అర్హులైన పేదలకు పంపిణీ చేయనున్నారని వారన్నారు. ధర్నా కోసం జన సమీకరణ కోసం ఈరోజు దరఖాస్తు చేసుకున్న వారికే డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రలోభ పెట్టి సుదీర్ఘ ప్రాంతమైన హైదరాబాదు నుండి కొంతమందిని బలవంతంగా రప్పించి ధర్నాలో పాల్గొన్న అనంతరం దరఖాస్తు చేయడం సరైనది కాదు అని అన్నారు ఏదైనా దరఖాస్తు చేస్తే అది రాష్ట్రవ్యాప్తంగా ఒక కాలాన్ని నిర్ణయిస్తది ప్రభుత్వం. కానీ పార్టీ ప్రయోజనాల కోసం పార్టీ ఉనికి కోసం సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని వారన్నారు. త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే తో చర్చించి ఈ 32 ఇండ్లను అర్హులకు పంపిణీ చేస్తదని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పంతం వెంకన్న, ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు ఏర్పుగొండ సురేష్, సోషల్ మీడియా బత్తుల రమేష్, పంతం మహేందర్, ఇరుగు రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా బెలిదె నాగేశ్వర్ ఎన్నిక



వలిగొండ అక్టోబర్ 26 ప్రజా స్వేచ్ఛ

వలిగొండ మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నిక శనివారం రోజున వలిగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ ఆర్యవైశ్య సంఘానికి మండల అధ్యక్షునిగా బెలిదే నాగేశ్వర్, పట్టణ అధ్యక్షునిగా డోగి పర్తి సంతోష్ ను, అదేవిధంగా యూత్ అధ్యక్షునిగా రేగూరి అమరేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బెలిదే నాగేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బి2బి లివింగ్ బెడ్ సొసైటీ ఆధ్వర్యంలో క్షయవాది పై అవగాహన సదస్సు





ఆలేరు అక్టోబర్ 26: ప్రజా స్వేచ్ఛ

ప్రాథమిక ఉపకేంద్రం ఆవరణలో బి టు బి లివింగ్ బెడ్ సొసైటీ ఆధ్వర్యంలో బలమైన కుటుంబాలకు సమర్పించే క్షయ వాదిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లివింగ్ బెడ్ సొసైటీ చైర్మన్ లివిన్ స్కూల్ కరస్పాండెంట్ అభిలాష మాట్లాడుతూ టీబీ ఎవరైతే సోకితదో వారు వెంటనే డాక్టర్ను సంప్రదించాలని బలమైన పోషక పదార్థాలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలని పోగాకు గుట్కా మద్యం లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. బి టు బి లివింగ్ బెడ్స్ సొసైటీ ఆధ్వర్యంలో 30 క్యాంపులు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన అవగాహన సదస్సు నిర్వహించి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం షుగరు రక్త పరీక్షలు నిర్వహించి గ్రామ ప్రజలకు జూసు అందజేసినారు. ఈ కార్యక్రమంలో బి టు బి లివింగ్ బెడ్ సొసైటీ డాక్టర్ దేవ సహాయం, సామాజిక సేవకులు సాలెం ఏఎన్ఎం జయమ్మ, ఏఎన్ఎం హెచ్ ఓ సంఘ మమత, అంగన్వాడి టీచర్, పత్రికా విలేఖరి కొంతం సిద్ధార్థ, పంచాయతీ కార్యదర్శి సాయిలు, కరోబార్ రమేష్, సామాజిక సేవకులు సుమ, ఎస్తేరా శోభ, హేమలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 28 న BC కమిషన్ చైర్మన్ ఆదిలాబాద్ పర్యటనను విజయవంతం చేయండి.



ప్రజా స్వేచ్ఛ

బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల పెంపు అంశంపై తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గారు మరియు సభ్యులు ఈనెల 28 నుండి చేపడుతున్న బహిరంగ విచారణపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం జరిపి బీసీ కులాల వారు అధిక సంఖ్యలో హాజరుకావాలని నర్సయ్య గారు కోరినారు.

ఈ పర్యటనలో బిసి కమిషన్ చైర్మన్ జి నిరంజన్ గారు సభ్యులు రాపోలు జయప్రకాష్ గారు తిరుమలగిరి సురేందర్ గారు రంగు బాల లక్ష్మి గారు సభ్య కార్యదర్శి బాల మాయ దేవి గార్లతో కూడిన బృందం 28న ఆదిలాబాద్ కు వస్తున్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి మనము బిసి కులాల వారము స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ లు సాధించుట కొరకు ఈ సంఘ సభ్యులు కమిషన్ చైర్మన్ గారు ప్రభుత్వానికి నివేదిస్తారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని భారీ సంఖ్యలో బీసి కులాల వారు పాల్గొని విజయవంతం చేయాలని నరసయ్య గారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ గారు ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య గారు కట్ట నాగరాజు గారు ఇందూరు సత్యనారాయణ గారు కట్ట వెంకటేశ్వర్లు గారు వేమునూరు శేఖర్ గారు రాజు గారు చాకలి భీమయ్య గారు నవీన్ గారు శ్రీరాముల అజయ్ గారు తదితరులు పాల్గొన్నారు

## గ్లోబలైజేషన్ ని ఆహ్వానిస్తూనే ముసుగులో, కుల వర్ణ వ్యవస్థను, మతాలను ప్రోత్సహిస్తున్న రాజకీయ పార్టీలు.

ఆర్టికల్ రాసింది:

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి భువనగిరి పార్లమెంట్ కి 2024 లో ఎంపీగా పోటీ చేసిన కంటెస్టెంట్ కాండేట్

- గ్లోబలైజేషన్ అంటే ఏమిటి.
- పెట్టుబడులను ఆహ్వానిస్తూనే కుల వర్ణ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు.
- కేవలం ఆర్థికంగా బలం కోసమే గ్లోబలైజేషన్ అనే పదాన్ని వాడుతూ దోపిడి వర్గాలకు ఆర్థిక బలం చేకూర్చున్నారు.
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు అగ్రవర్ణ వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉన్నాయి.
- మెజార్టీ ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.
- గ్లోబలైజేషన్ ముసుగులో కులవర్ణ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు.
- విద్యా ఉద్యోగ రాజకీయాల్లో ఎస్సీ, ఎస్టీ బీసీల ఉనికిని ప్రమాదకరంగా మార్చిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

1991 భారతదేశ ఆర్థిక విధానాల్లో మార్పు తీసుకొచ్చిన సంవత్సరం స్వతంత్రం వచ్చిన తర్వాత ఇండస్ట్రీ రెవల్యూషన్, పెట్టుబడి వ్యవస్థలకు భారతదేశం అనుకూలంగా ఉండేది అనుకోకుండా ఆర్థిక సంక్షోభం ఎదుర్కొన్న భారత్ 1991 లో దాన్ని అధిగమించేందుకు కొత్త చట్టాలను రూపొందించి గ్లోబలైజేషన్ ని ఆహ్వానించి ప్రైవేట్ సెక్టార్లను సింగిల్ విండో పద్ధతిలో ఆమోదించడాన్ని ప్రారంభించింది దానికి అనుగుణంగా జీవోలను ఆర్డినెన్సును చట్టాలను చేసింది. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గ్లోబలైజేషన్ ని ఆహ్వానించడం జరిగింది. ప్రపంచ దేశాల పెట్టుబడులు భారతదేశంలోకి రావడానికి అనుకూలంగా ఉండేది అది పీవీ నరసింహారావు హయాంకి రాగానే సునాయాసంగా ఎలాంటి షరతులు లేకుండా ఫారెన్ పెట్టుబడులను ఆమోదించడం ఇతర దేశాల పెట్టుబడిదారులు కూడా సానుకూలంగా స్పందిస్తూ భారతదేశ పెట్టుబడులకు మంచి అవకాశం గా మారింది, ఇక్కడ గ్లోబలైజేషన్ అంటే అందరూ సమానత్వం వైపు ఇతర దేశాలు కూడా వచ్చి పెట్టుబడులు పెట్టడం వల్ల అన్ని కులాలు మతాలకు సంబంధించిన వాళ్ళు ఒకే గుడు కింద వచ్చి పనిచేయడం జరుగుతూ ఉంటుంది ఇక్కడ కులాలకు అనుకూలంగా మతాలకు అనుకూలంగా జీతం వత్యాలు ఉండవు వారిని కేవలం మెరిట్ ఆధారంగా వారి టాలెంట్ ఆధారంగా ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తారు దీని వల్ల సమ సమాజం నిర్మాణం అవుతుందనే ఒక ఆలోచన జరిగింది ఈ గ్లోబలైజేషన్ ని ఆహ్వానించిన ప్రధాన పార్టీలు అందర్నీ సమానత్వం వైపు అడుగులు వేస్తాయని ఆలోచనలో ఉన్న తరుణంలో రాజకీయరంగులో మాత్రం కులాలను మతాలను ప్రోత్సహిస్తూనే ఉన్నారు అంటే కేవలం పెట్టుబడుల కోసం డబ్బు కోసం వారి యొక్క అస్తిత్వమును కాపాడుకోవడం కోసమే ప్రపంచ దేశాల పెట్టుబడులను ఆహ్వానిస్తూ ఇక్కడ కులాలను మతాలను ఘర్షణల వాతావరణాన్ని ఎప్పటికీ ప్రోత్సహిస్తూనే ఉన్నాయి, ఇలా చేయడం వల్ల ఆర్థిక వనరులు ఆ కులాల చేతిలో ఉండడం మిగిలిన కులాలన్నీ కూడా వేల సంవత్సరాల కింద చేసినటువంటి బానిస విధానాన్ని మార్పులు చేసి కొత్త బానిసత్వంగా మార్చి మనలో మనల్ని కొట్టు కు చచ్చేలా ఈ ప్రధాన పార్టీ అగ్రవర్ణాలు చేస్తున్నటువంటి కుట్ర, ఈనాడు దేశం మొత్తంలో కూడా సమసమానత్వం కోసం పాటుపడుతున్నామని చెప్తున్నా ప్రధాన పార్టీలు బిజెపి కాంగ్రెస్ రెండు కూడా ప్రజలంతా సమానంగా ఉండాలని అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా తమ ప్రభుత్వాలు నడుపుతాయని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా మన రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుతూ అన్ని దేశాలకు దిక్సూచిగా ఉంటామని చెప్పినటువంటి ఈ ప్రభుత్వాలు వారు చేసిన వాగ్దానాలను తుంగలోకి తొక్కుతూ మెజార్టీ ప్రజలైనటువంటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను అతి దారుణంగా ఉద్యోగ విద్య రాజకీయంగా ఉనికి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నది, ఒకవైపు ఇతర దేశాలు సామాజికంగా ఆర్థికంగా విజ్ఞాన పరంగా ఎదుగుదల కోసం ప్రయత్నాలు చేస్తూ ప్రపంచంలో అగ్రగాంగా నిలిచే ఎత్తుగడల్లో వారు నిమగ్నమై ఉంటే ఇక్కడ ఈ దేశంలో మాత్రం వేల సంవత్సరాల క్రితం ఏ బానిసత్వ విధానాలతో వర్ణ వ్యవస్థ నిర్మించిన ఆ వ్యవస్థను పునప్రతిష్ట చేసే ప్రయత్నం చేస్తున్నారు ఒకవైపు బిజెపికి విధానాల్లో స్పష్టంగా కనబడుతున్న కాంగ్రెస్ ద్వంద వైఖరి కూడా బిజెపిని పోలి ఉండడం ప్రజలు గమనించాల్సిన అవసరం ఉన్నది ఏ రాష్ట్రాల్లో అయితే కాంగ్రెస్ అధికారంలో ఉందో ఆ రాష్ట్రాలలో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అన్యాయం జరుగుతూనే ఉంది ఇక వీరు దేశంలో పరిపాలనకు వస్తే ఇప్పుడున్న ప్రభుత్వానికి భిన్నంగా అత్యధిక జనాభా కలిగినటువంటి సామాజిక వర్గాలకు ఎలాంటి న్యాయం చేస్తారు అని ఈ వర్గాల ప్రజలు ఆలోచిస్తున్నారు. వీరు పరిపాలిస్తున్నటువంటి రాష్ట్రాల్లో వీరు అవలంబిస్తున్న తీరును చూస్తే రాబోయే రోజుల్లో అధికారం ఏ పార్టీకి వచ్చినా కూడా అత్యధిక జనాభా కలిగినటువంటి ఈ దేశం మూలవాసులకు న్యాయం జరుగుతుందని ఆలోచనకు మాత్రం ఈ సామాజిక వర్గాల ప్రజలు రాలేకపోతున్నారు, రాష్ట్రాల్లోనే తీవ్ర అన్యాయం చేస్తున్నటువంటి ఈ పార్టీలు భవిష్యత్తులో కేంద్రంలో అధికారం వచ్చినా కూడా న్యాయం చేయలేవు అనే ఆలోచనకు మేధావులు రావడం జరిగింది ఒకప్పుడు తెలంగాణలో ఏ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అడుగులు వేసినటువంటి మేధావులు ఈనాడు మౌనం వహించడం పట్ల తెలంగాణ ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు కొత్త ప్రభుత్వంలో మనం రావాల్సినటువంటి హక్కులను సాధించుకోవచ్చు అని చెప్పి ప్రభుత్వాలు మారడానికి ముఖ్య భూమిక పోషించినటువంటి నాయకులు ఇప్పుడు ఎక్కడికి పోయారు అనే ప్రశ్న మన ముందుకు వస్తుంది ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలను మతాలను సమానంగా చూడాల్సినటువంటి బాధ్యత ఉంది రాజ్యాంగం ఏ హక్కును అయితే కల్పించిందో ఆ హక్కుల ద్వారా ఆయా వర్గాలకు న్యాయం జరుగుతూ వస్తుంది కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం కొన్ని సామాజిక వర్గాలకు మాత్రమే న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాల నిర్ణయాలు తీసుకున్న ఆ నిర్ణయాలను వ్యతిరేకించలేకపోతున్నారు మెజార్టీ ప్రజల వైపు ఉన్నటువంటి మేధావులు నాయకులు ఎందుకంటే గ్లోబలైజేషన్ ద్వారా పెట్టుబడులు మాత్రమే ఆహ్వానిస్తున్నాం కానీ ఇక్కడ కుల వ్యవస్థను వర్ణ వ్యవస్థను నిర్మూలించకుండా వాటిని కొనసాగిస్తామని చెప్పడానికి నిదర్శనంగా ఈనాడు జరుగుతున్నటువంటి పరిణామాలే దానికి ఉదాహరణ అని యావత్ బహుజన మేధావులు ఒక ఆలోచనకు రావడం జరిగింది. వాటిని ఎండగట్టే ప్రయత్నంలో భాగంగానే ఉద్యమాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్రం తర్వాత అతిపెద్ద ఉద్యమంగా మరొకసారి బీసీ ఉద్యమం, విద్యార్థి ఉద్యమాలు ,ఉద్యోగాలు కోసం జరుగుతున్న ఉద్యమాలు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దుకే జరుగుతున్న, ఉద్యమాలు ఇప్పుడు కొత్తగా గ్రూప్ వన్ పరీక్షల కోసం జీవో 29 ని రద్దు చేయాలని పెద్ద ఎత్తున జరుగుతున్న ఉద్యమాలు అన్నీ కూడా తెలంగాణ అభివృద్ధికి ఆటంకంగా మారబోతున్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే మెజార్టీ ప్రజలకు నష్టం జరిగే విధివిధానాలను మార్పులు చేసి సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఉంటే తెలంగాణ సుభిక్షంగా మారి కొత్త ప్రజా పాలన వైపు అడుగులు వేస్తుందని ఆకాంక్షిస్తూ ఇప్పటికైనా చేసిన తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తే భవిష్యత్తు ఉంటుందని లేని పక్షంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగవుతుందని మేధావి వర్గాలు హెచ్చరిస్తున్నారు.

ధన్యవాదాలు.

ద

## పోలీస్ సిబ్బంది, అధికారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల టౌన్, ప్రజా స్వేచ్ఛ

పోలీస్ సిబ్బంది, అధికారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని , వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై తాను స్వయంగా పోలీస్ సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో అధికారులకు,సిబ్బందికి నిపుణులైన ఆర్థోపేడిక్ ,జనరల్ ఫిజిషియన్ , జనరల్ సర్జరీ ,ఓఫితలమిక్ ,గైనికలజీ కార్డిలజీ వైద్యులతో నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండే ఉండడం అనేది ప్రతి ఒక్క వ్యక్తికి అవసరమని పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి ఇది చాలా అవసరం అని అన్నారు. పోలీస్ అదికారులు, సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు లు,యోగ, క్రీడల నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492